# నేడే తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణం



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ లోని ఎన్ టి ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో అత్యంత ప్రసిద్ధ దేవాలయం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం. మున్నేరు నది ఒడ్డున ఉన్న ఈ ఆలయంలో తిరుపతమ్మను శక్తి స్వరూపిణిగా పూజిస్తారు. పవిత్రమైన శక్తి క్షేత్రంగా బాసిల్లుతున్న ఈ క్షేత్రంలో ప్రస్తుతం తిరుపతమ్మ తిరునాళ్లు జరుగుతున్నాయి. ఈ కథనంలోనే ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం



సోమవారం | 9 | మార్చి | 2026 ◆ పేజీలు : 3



# హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ

- తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్.పి.వి. టీకా
- దేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్
- హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు.కౌమార బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల

మిగతా 2 లో...

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మిగతా 2 లో...




# స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- స్త్రీ భూదేవితో సమానం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం
- పార్టీలో దివ్యాంగుల సెల్ ఏర్పాటుకు కృషి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా దివ్యాంగురాళ్లతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల

మిగతా 2 లో...



# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

(మొదటి పేజీ తరువాయి...)
మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు.ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుద్ధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్,ఆర్ఎంఓ డా.రాంబాబు, డా.రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ




(మొదటి పేజీ తరువాయి...)
ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు.ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు.బీఎస్సీ నర్సింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అనేక అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్యత్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్, ఆర్ఎంఓ డా.రాంబాబు, డా.రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..

(మొదటి పేజీ తరువాయి...)
కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు.దివ్యాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది దివ్యాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వారి కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత,మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడే తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణం...



(మొదటి పేజీ తరువాయి...)
మున్సిపాలిటీ వెంకటగిరి గ్రామంలో వెలిసిన టువంటి తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో చిన్నతిరునాళ్ల, జాతరను ఆలయ చైర్మన్, కమిటీ వారు ప్రారంభించారు. ప్రతి మాఘ శుద్ధ పౌర్ణమి నుండి ఐదు రోజులపాటు అమ్మవారి జాతర జరుగుతుంది. అందులో భాగంగా నాగేశ్వరరావు గురు స్వామి ఆదివారం సాయంత్రం పసుపు కుంకుమ కార్యక్రమంతో ప్రారంభించారు. సోమవారం రాత్రి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయ చైర్మన్ కొమ్మినబోయిన రాంబాబు, కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ కూడా పాల్గొని అమ్మవారి కళ్యాణం తిలకించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, మార్చి 8 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పంచాయతీలలో మహిళ సర్పంచ్లు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కొత్తకొత్తూరులో పంచాయతీ సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. పాగర్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. గోవిందరావు. రామకృష్ణ, మోహినుద్దీన్, కందరబోయిన గోపి, శైలజా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పలు పంచాయతీలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## దండా వెంకయ్య సేవలు చిరస్మరణీయం

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**నేలకొండపల్లి, మార్చి 8 ప్రజా జ్యోతి :** రాజేశ్వరపురం సోసైటీ మాజీ చైర్మన్ దండా వెంకయ్య సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ దండా వెంకయ్య 25 వ వర్థంతి ని ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ఆధ్యాపకుడు వృత్తి చేసుకుంటూ అనేక మంది నిరుద్యోగులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం సోసైటీ చైర్మన్ గా రైతులకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చిరస్థాయిలో నీలిచి ఉంటారన్నారు. ఆయన సేవ కార్యక్రమాలను కుమారుడు దండా ప్రవీణ్ కొనసాగించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, సర్పంచ్ దండా రంగయ్య, చిట్యాల రమేష్, పగిళ్ల పృధ్వీ, వీరెల్లి నాగరాజు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో ఘనంగా మహిళా దినోత్సవం

- ఆటల పోటీలు నిర్వహించిన పంచాయతీ పాలక మండలి







**కారేపల్లి, మార్చి 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధి లోని గేట్ కారే పల్లి గ్రామంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గేటు కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య,కార్యదర్శి కె అనూష, పాలకమండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామంలోని మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించి, మహిళలను శాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ మహిళలను ఎక్కడైతే పూజించి గౌరవిస్తారో అక్కడ ఆ ఇల్లు, ఆ రాష్ట్రం, ఆదేశం అభివృద్ధిలో ముందంజలో ఉంటుంది. నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండి దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం వారి లేనిదే మానవ మునగడ లేదు,నేడు మహిళలు అంతరిక్షంలో కూడా వెళ్తున్నారు. ప్రతి రంగంలో మేము సైతం అంటూ ముందంజలో ఉంటూ మగవారికి దీటుగా పనిచేస్తున్నారు . ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితై జీవించేవారు. నేడు ప్రభుత్వాలు వారిని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా పథకం ద్వారా కోటీశ్వరులు చేయాలని ఆలోచనతో ఎన్నో అభివృద్ధి పథకాలను పెట్టి వారిని ప్రోత్సహిస్తున్నది.మహిళా శాంతి మూర్తి అవసరమైతే భద్రకాళిగా ఉద్యమిస్తుంది. మహిళా శక్తి గొప్పశక్తి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్త్ వర్కర్లు, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్త్రీలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం





**మధిర ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కార్యాలయము నందు శనివారం రాత్రి టీఎస్ యుటిఎఫ్ మధిర మండల కార్యదర్శి జిబిఎంఎస్ రాణి అధ్యక్షతన మహిళా చైతన్య సదస్సు నిర్వహించబడింది. ఈ చైతన్య సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన కాజా సునీత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో కూడా మహిళలు, బాలబాలికల మీద అత్యాచారాలు జరగటం దురదృష్టకరమని.. అటువంటి లైంగిక దాడులు జరిగినప్పుడు నేరస్తులు ఎంతటి వారైనా శిక్ష పడే విధంగా న్యాయ చట్టాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అర్ధరాత్రికూడా మహిళలు స్వేచ్ఛగా సంచరించినప్పుడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాటలు స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నా కూడా నానాటికి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలు మహిళల మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. మహిళలు ఎక్కడ అభివృద్ధి చెందుతారో ఆ సమాజమైనా, ఆ దేశమైనా అభివృద్ధి చెందుతుందని.. ప్రభుత్వాలు కూడా మహిళల అభివృద్ధి కోసం మరింత చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. మన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేనిఆదర్శంగా తీసుకొని నేటి తరం ఉపాధ్యాయులు బాలికా విద్య కోసం నిరంతరం కృషిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ మహిళా చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ, టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా చైతన్య సదస్సు నిర్వహించటం అభినందనీయమని, స్త్రీలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజంలో స్త్రీల పట్ల లైంగిక చర్యలు, వేధింపులు, జరగకుండా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ బోధన చేయాలని ఆమె ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను టీఎస్ యుటిఎఫ్ మహిళా ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించి నారు. ఈ మహిళా చైతన్య సదస్సులో టీఎస్ యుటిఎఫ్ మహిళా నాయకులు జీవి విజయలక్ష్మి, చెడే రాణి కంభంపాటి శోభారాణి హేమామాలిని సంధ్య లక్ష్మి వైవి రమణ ఎం నాగమణి కొరకప్పులు సుజాత శాంత కుమారి కే జ్యోతి పీవీ రమణమ్మ జానకి దేవి హసీనా బేగం జే విజయ బి రాణి ప్రమీల కావ్య షేక్ నసీమా నసీమా సుల్తానా వీణ జ్యోతి పద్మావతి. శరణ్య తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు ఈ వీరయ్య ట్రెజరర్ బి చెన్నయ్య, ప్రాంతీయ కార్యాలయం కోశాధికారి మహమ్మద్ రఫీ ఎఫ్డబ్ల్యుఎఫ్ కన్వీనర్ మల్లరాజు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కొలగాని శ్రీనివాసరావు, ఎస్కే లాల అహ్మద్ ఊట్ల కొండలరావు పఠాన్ బాజీ ఖాన్,లంక నాగేశ్వరరావు, డి భీమ్ శంకర్ కూరపాటి రమేష్ దొండపాటి రమేష్ స్వర్గం శ్రీనివాసరావు,వేల్పుల సాంబయ్య, రావిరాల భరత్ కుమార్, ఇర్రి సుధాకర్. తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## భీమవరం పాఠశాలకు ఫర్నిచర్ వితరణ



**వేంసూరు మార్చి 8 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలోని భీమవరం ప్రాథమికోన్నత పాఠశాల కు హైదరాబాద్ కు చెందిన నోష్ ల్యాబ్స్ వారు రెండున్నర లక్షలు విలువ చేసే ఫర్నిచర్ ను అందించడం జరిగింది. ఇట్టి ఫర్నిచర్ అందచేయడంలో పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న వంట్లా రాంబాబు విశేషంగా కృషి చేశారు. ఈ సామగ్రిని పాఠశాలకు అందించుటకు బి ఎస్ ఎన్ రెడ్డి, డి వి వి ఎస్ రెడ్డి,శశిధర్ రెడ్డి,రాం భూపాల్ రెడ్డి తనకు ఎంతగానో సహకరించారని తెలిపారు. ఈ సామగ్రిని స్కూల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామ్ క్రిషివ్ రెడ్డి ని ఆశీర్వదించిన ప్రముఖులు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బొగ్గుల గోవర్ధన రెడ్డి లక్ష్మీ దంపతుల కుమారుడు నరేందర్ రెడ్డి స్వాతి దంపతుల కుమారుడు రామ్ క్రిషివ్ రెడ్డి అన్నప్రాసన కార్యక్రమం ఆదివారం వెంకటాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,వివిధ పార్టీల నాయకులు హాజరై చిన్నారి క్రిషివ్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి మాధురి,మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్,మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి చావా రామకృష్ణ, ప్రముఖ వైద్యులు కోటా రాంబాబు మొండితోక జయకర్, కెపిఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి,అనుమోలు వెంకట కృష్ణారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు దేవరకొండ రాజీవ్ గాంధీ మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా..** జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వేల్పుల విజేత మేడంతో పాటువివిధ డిపార్ట్మెంట్లకు చెందిన ఉన్నతాధికారుల సమక్షంలో గౌరవరపు సునీతకి ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కార, సన్మానం.

## ప్రజా పాలనతో మున్సిపాలిటీ అభివృద్ధి

- 9వ డివిజన్ కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఏదులాపురం మున్సిపాలిటీ 9వ డివిజన్ కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ పేర్కొన్నారు. మూడవ రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. 99 రోజుల పాటు జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు మున్సిపాలిటీలు, రూపురేఖలు మారనున్నాయని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, బైరు ఉపేందర్, మేకపోతుల సతీష్,మాలోజి శీను, కనపర్తి శ్రీను, తోడేటి నాగేశ్వరరావు, పెద్దప్రోలు సాయి, 9వ డివిజన్ జవాన్ రామయ్య, మున్సిపాలిటీ సిబ్బంది. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మధిర డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీజీఎస్ఆర్టిసి మధిర డిపోలో డిపో మేనేజర్ ఆర్.రామయ్య ఆధ్వర్యంలో డిపోలో మహిళా సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర టౌన్ ఎస్సై ఎస్. నవిత మరియు మధిర రూరల్ ఎస్సై బి.లక్ష్మీ భార్గవి హాజరై మహిళా సిబ్బందిని ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడలలో విజేతలుగా నిలిచిన మహిళా సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

- చైర్ పర్సన్ పోకబత్తిని అనితకు సిపిఐ కౌన్సిలర్ల విన్నపం
- మహిళా దినోత్సవం పురస్కరించుకొని సాలువతో చైర్ పర్సన్ కు సత్కారం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా ఏదులాపురం మున్సిపాలిటీలో వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చైర్ పర్సన్ పోకబత్తిని అనితకు సిపిఐ కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు 23 వ డివిజన్ సాయి గణేష్ నగర్ లోని చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో విన్నవించారు. ఈ సందర్భంగా 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు మాట్లాడుతూ... పెరగబోవు ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు తాగునీటి సరఫరా ఆరోగ్య సేవలు అగ్ని ప్రమాదాల నివారణ పర్యావరణ పరిరక్షణ అంశాలపై సమగ్ర యాక్షన్ ప్లాన్ అవసరమన్నారు అధికారులు ప్రణాళికా ప్రకారం గ్రామాలు పట్టణాల్లో తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. బోర్లు నీ ట్యాంకులు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు వేసవికాలంలో హీట్ స్ట్రోక్ కేసులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు పై దృష్టి సారించాలన్నారు అలాగే వార్డుల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం మేలు అన్నారు. అంతేకాకుండా 28 వార్డులోని శ్రీరామ్ నగర్, చైతన్య నగర్, సాయి బృందావన్ నగర్ లో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 29, 30, 32 వార్డుల్లో నీటి ఎద్దడి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కనబరచాలన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్ పర్సన్ పోకబత్తిని అనితను సిపిఐ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్ బానోతు దివ్య, పలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.